# గాంధీలో పెరుగుతున్న బాలింత, శిశు మరణాలు

## -అందని పౌష్టికాహారం -ఆందోళనలో రోగులు



గాంధీ ఆసుపత్రి భవనం


**హైదరాబాద్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో వైద్య సేవలు కొరవడుతున్నాయ... గాంధీ ఆసుపత్రిలో వైద్య సేవలు అస్తవ్యస్తంగా తయారయా... జరుగుతున్న శిశు మరణాలు, బాలింతల మరణాలపై స్పష్టత లోపించిందా... అంటే అవుననే సమాచారం అందుతోంది. కొన్ని రోజుల కిందటి వరకు ప్రాణాలను కాపాడడంలో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి ఇప్పుడేమైంది. అని ప్రశ్నించుకుంటే సరైన వైద్య విధానాలు పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా శిశువులు ఎక్కువ శాతం న్యుయోనియాతో మృతిచెందుతున్నట్లు చెపుకుంటున్నారు. న్యుమోనియా కారణంగా ఎక్కువగా శిశువులు ఇబ్బందులు పడుతూ మృతి చెందినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఊపిరితిత్తుల్లో నీరు చేరడం, దీంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారి మరణాల సంభవించినట్లుగా చెప్పుకుంటున్నారు. పొడి దగ్గు, చాతీలో నొప్పి, జ్వరం, శ్వసలో గురకతో ఇబ్బందులు పడుతూ ప్రాణాలు వదిలినట్లు ప్రచారం జరుగుతోంది.

**స్పష్టతనివ్వని వైద్యులు...**

గత కొన్ని రోజులుగా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో శిశు, బాలింతల మరణాలు ఎన్నడూ జరుగనన్ని మరణాలు ఆగస్టు నెలలో జరిగినట్లుగా ప్రచారం జరగుతోంది. దాదాపుగా 48మంది శిశువులు 14మంది గర్భిణీలు మృత్యువాత పడ్డట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. దీంతో రోగుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దీనికితోడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గర్భిణీలకు అందజేసిన న్యూట్రిషన్, కేసీఆర్ కిట్లు ఇవ్వడం లేదని, తద్వారా గర్భిణీలు పౌష్టికాహార లోపం కారణంగా పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ప్రచారం జరుగుతోంది. దీంతో పాటు ఎంతో అపారమైన అనుభవం ఉన్న డాక్టర్‌లను బదిలీ చేసి అనుభవ రాహిత్యంతో ఉన్న వైద్యులను ప్రతిష్టాత్మకమైన గాంధీ ఆసుపత్రికి బదిలీ చేయేడం కూడా ఒక కారణంగా చెప్పుకుంటున్నారు. అందువల్లే శిశువులు, బాలింతలు మృత్యువాత పడుతున్నట్లు ప్రచారంలో ఉంది.

**సూపరింటెండెంట్ వివరణలో లోపం....**

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఆగస్టు నెలలో సంభవించిన శిశు, బాలింతల మరణాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇచ్చిన విరవణలో కూడా లోపాలు ఉన్నట్లు కొందరు వైద్యులు చెబుతున్నారు. కేవలం ఆగస్టు నెలలో జరిగిన మరణాల వివరాలను వెల్లడించి, అంతకుముందు ఎన్ని మరణాలు సంభవించాయో వివరణ ఇవ్వలేకపోయారు. కనీసం నాలుగైదు నెలలకు సంబంధించిన వివరాలను వెల్లడించినా కాస్త స్పష్టత ఉండేది. దీనికి తోడు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే (వైద్యులు)లకు వివరాలు అందించినా ఉరట లభించేది. వైద్యులు కావాలనే వివరాలను దాస్తున్నారని తెలుస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో రోగులకు సకాలంలోనే అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయని, రోగుల పట్ల ఎటువంటి నిర్లక్ష్యం వహించడం లేదని సూపరిటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారి చెబుతున్నప్పటికి వైద్య సేవల్లో లోపాల కారణంగా రోగులు అనేక అవస్థలు పడుతున్నారు. ఎంతో కాలంగా గాంధీ ఆసుపత్రిపై రోగులకు నమ్మకం లేకపోయినప్పటికి కొన్ని సంవత్సరాలుగా గాంధీ ఆసుపత్రిలో అందుతున్న వైద్యం పట్ల నమ్మకాన్ని పెంచుకున్నారు. తాజా పరిణామాలతో రోగులు గాంధీ ఆసుపత్రి అంటేనే జంకే పరిస్థితులు నెలకొంటున్నాయి అనడంలో సందేహం లేదు.



# హైదరాబాద్ వార్త

# నగరంలో భారీ వర్షం

## -లోతట్టు ప్రాంతాలు జలమయం -గంటల కొద్ది రోడ్లపైనే వాహనాలు





**హైదరాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**

ఉరుములు, మెరుపులతో నగరంలో భారీ వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో రోడ్లపై గుంతల్లో వరద నీరు నిలవడంతో వాహనాలు నిదానంగా వెళ్లడం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. మ్యాన్‌హోల్ పొంగిపొర్లి మురుగు నీటితో కలిసి దుర్వాసన రావడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రోడ్లపై నీరు నిలిచి పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు..ఖైరతాబాద్, నాంపల్లి, బేగంపేట, అమీర్‌పేట, జీడిమెట్ల, సూరారం, బాలానగర్, కూకట్‌పల్లి, కూకట్‌పల్లి, అల్విన్‌కాలనీ, హైదర్ నగర్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, బేగంపేట్, సికింద్రాబాద్, ప్యాట్నీ, పారడైజ్, చిలకలగూడ, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, సురారం, సనత్ నగర్, ఎస్సార్‌నగర్, పంజాగుట్ట, బంజా రాహిల్స్, జూబ్లిహిల్స్, ఫీలింనగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్, బోరబండ, నారాయణగూడ, కోఠి, బేగంబజార్, సుల్తాన్‌బజార్, నాంపల్లి, బషీర్‌బాగ్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట, దోమలగూడ, ట్యాంక్‌బండ్, తార్నాక, బోడుప్పల్, నాచారం, హయత్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, బోడుప్పల్, అమీర్‌పేట, అంబర్‌పేట, రామంతాపూర్, ఓయూ, నల్లకుంట, బర్కత్‌పుర, హిమాయత్‌నగర్, అబిడ్స్, ముషీరాబాద్, దోమలగూడ, ఆర్టీసిక్రాస్‌రోడ్డు, చంద్రాయణగుట్ట, పాతబస్తీలోని తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. బోయిన్‌పల్లి, మారేడుపల్లి, అల్వాల్, బాలాజీనగర్, ప్యాట్నీ ప్యారడైజ్, బేగంపేట్ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది.

కుత్బు ల్లాపూర్, చింతల్, గుండ్లపోచంపల్లి, మలక్‌పేట, వనస్థలిపురం, సరూర్‌నగర్, ఎల్బీనగర్, నాగోల్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. రానున్న రెండు రోజులు ప్రజలు అలర్ట్‌గా ఉండాలని అధి కారులు సూచించారు.



# హైడ్రా చూపు...మూసీవైపు

- -కాలువకు ఇరువైపులా ఆక్రమణలు కూల్చేలా ప్రణాళిక
- -ఇప్పటికే రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారుల సర్వే
- -పలు ప్రాంతాల్లో నిర్మాణ దారులకు నోటీసులు
- -మొదటగా గోదాంలు, రేకులషెడ్లు కూల్చే అవకాశం
- -పరీవాహక ప్రాంత ప్రజల్లో మొదలైన ఆందోళన
- -బాధితులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామంటున్న ప్రభుత్వం

**హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** ఆక్రమణల తొలగింపులో హైడ్రా స్పష్టమైన టార్గెట్ ఫిక్స్ చేసుకుని ముందుకు వెళ్తుంది. ఇప్పటివరకు చెరువులు,కుంటల వద్ద ఆక్రమార్కుల భరతం పట్టిన హైడ్రా త్వరలో మూసీకి రెండు వైపులా ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు సిద్ధమవుతుంది. దీంతో రేవంత్ సర్కార్ మానస పుత్రిక మూసీ అభివృద్ధి ప్రాజెక్టు పట్టాలెక్కించే పనులు చకచకా జరిగిపోతున్నాయి. సుమారు 55కిలోమీటర్ల వరకు మూసీ సుందరీకరణ చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా మూసీకి ఇరువైపులా వందమీటర్ల మేర జరిగిన ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకునేలా రెవెన్యూ,హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులు నిమగ్నమయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇస్తున్నారు. గడిచిన కొన్నేళ్లుగా మూసీకెనాల్‌కు ఇరువైపులా అక్రమ కట్టడాలు వెలిశాయి. పలు ప్రాంతాల్లో కాలువను కుదించి మరీ నిర్మాణాలను కట్టేశారు. దీంతో మూసిని అనుసరించి దాదాపు వంద మీటర్ల పరిధిలోని ఆక్రమణలు, బఫర్ జోన్ నిర్మాణాలపై అధికారులు దృష్టిసారించారు. ఇందులో భాగంగా పోలీసుల సహాయంతో మూసి వెంట సర్వేచేసి ఎక్కడెక్కడ ఆక్రమణలకు గురైందని నిర్ధారించారు. అయితే వంద మీటర్ల పరిధి ఎక్కడ మొదలువుతుంది. ఎక్కడితో ముగుస్తుందనేది అందరిలోనూ సందేహంగా మారింది. ఈవిషయంపై అధికారుల్లోనూ స్పష్టత లేకపోవడం గమనార్హం.

**12వేలకుపైగా కబ్జాలు..**

మూసీపొడవునా భారీ సంఖ్యలో కబ్జాలు ఉన్నాయి. మూసీఎఫ్టీఎల్ ,బఫర్‌జోన్ పరిధిలో పలు చోట్ల తాత్కాలిక ,శాశ్వత నిర్మాణాలు వెలిశాయి. అలాగే బస్తీలు,కాలనీలు కూడా ఉన్నాయి. కొందరు షెడ్లు వేసుకుని వ్యాపారాలు నిర్వహిస్తుండగా మరికొన్ని చోట్ల గోదాములను ఏర్పాటు చేశారు. రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు నిర్వహించినా సర్వేలో మూసీపొడవునా 25కిలోమీటర్ల పరిధిలో 12వేలకు పైచిలుకు కబ్జాలు, నిర్మాణాలున్నట్లు అధికారులు గుర్తించారు.

**మాఇల్లు కూలుస్తారా ..**

హైడ్రా మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు కూల్చబోతుందన్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా జియాగూడ కమేలారోడ్, పురాణాపూల్, అఫ్జల్ గంజ్, చాదర్‌ఘాట్ ,మలక్‌పేట్ , అంబర్‌పేట్, ముసారంబాగ్, కొత్తపేట, నాగోల్ తదితర ప్రాంతాల్లో అధిక శాతం ఆక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు చేసిన సర్వేలో తేలింది. దీంతో ఆయాప్రాంతాల్లోని ప్రజలు తమ నిర్మాణాలు కూల్చివేస్తారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సర్వే చేసే సమయంలో తమ నిర్మాణాల పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. వారు అడగకపోయినా కరెంట్‌బిల్, నల్లాబిల్ లాంటివి తీసుకువచ్చి తాము అన్నింటిని టాక్స్ కడుతున్నామని వారికి చెబుతున్నారు.

**బాధితులకు డబుల్‌బెడ్‌రూం ఇచ్చేలా ప్లాన్...**

మూసి సుందరీకరణలో భాగంగా నివాసం కోల్పోయే కాలనీలు, బస్తీల వాసులను ఇతర ప్రాంతాలకు తరలించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు లేక నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఈనేపథ్యంలోనే ఇటీవల జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మూసీపరివాహ ప్రాంతాలోలతోపాటు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సైతం పరిశీలించారు. అలాగే కూల్చివేతల్లో ఇళ్లు కోల్పోయిన వారికి అండడగా ఉంటామని కూడా తెలిపారు. ముఖ్యంగా మూసిపరిధిలో చాలావరు 40 నుంచి 60 గజాల స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారే ఎక్కువగా ఉన్నారు. హైదరాబాద్ పరిధిలో అంబర్‌పేట్, ఆసిఫ్‌నగర్ ,బహదూర్‌పురా ,చార్మినార్, హిమాయత్‌నగర్ ,నాంపల్లి ,సైదరాబాద్ మండలాల పరిధిలో భారీగా అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే రంగారెడ్డిజిల్లా పరిధిలో గండిపేట్ ,రాజేంద్రనగర్, సరూర్‌నగర్, మేడ్చల్ జిల్లా పరిధిలోని రామాంతపూర్ ,ఉప్పల్ మండల పరిధిలోనూ పెద్దసంఖ్యలో నిర్మాణాలు వెలసినట్లు అధికారుల సర్వేలో తేలింది.

# ఎట్టి పరిస్థితుల్లో విధుల్లో నిర్లక్ష్యం పనికి రాదు

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -బంజారాహిల్స్‌లో ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**పంజగుట్ట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

సేవే పరమార్ధంగా పనిచేస్తే ప్రజలనుంచి ఆదరణ ఉంటుందని, విధులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వ్యాఖ్యానించారు.సోమవారం బంజారాహిల్స్ లోని పట్టణ ఆరోగ్యాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది ఎవరు విధులకు హాజరవుతున్నారనే వియంలో అధికారులను అడిగి తెలుసుకుని హాజరు పట్టికను పరిశీలించారు.అందరూ విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని ఎవరైనా ఆలస్యంగా వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సేవే పరమావధిగా రోగులతో వ్యవహరించాలని వైద్యులనే దేవుళ్ళుగా నమ్ముకుని వచ్చేవారి పట్ల అనురాగం, ఆప్యాయతతో పనిచేయాలని హితవు పలికారు. ఎన్నిరకల వైద్య పరిక్షలు చేస్తున్నారు, ఎన్ని రక్తనమూనాలు సేకరిస్తున్నారనే తదితర వివరాలను కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మెడికల్ షాపులు అందిస్తున్న మందుల వివరాలను తెలుసుకోవమే కాకుండా ఆసుపత్రి ఆవరణ పశిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# మగ శివువును విక్రయించటానికి ప్రయత్నించిన ముఠా సభ్యుల అరెస్ట్

**చార్మినార్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీలో పదిహేను రోజుల మగ శిశువును విక్రయించటానికి ప్రయత్నించిన పది మంది సభ్యుల ముఠాను సౌత్‌జోన్ టాస్క్ ఫోర్సులు అదుపులోకి తీసుకున్నారు.అమ్మ టానికి ప్రయత్నించిన మగ శిశువును ముఠా సభ్యుల నుంచి రక్షించి శిశు సంక్షేమ కేంద్రానికి తరలించారు.పోలీసుల కథనం ప్రకారం.....అత్తాపూర్ నౌ నెంబర్‌కు చెందిన షేక్ ఇస్మెయిల్,సుల్తానా బేగంలు భార్యాభర్తలు.వీరికి 15 రోజుల క్రితం మగ శిశువు జన్మించాడు.కాగా పాతబస్తీ వట్టెపల్లికి చెందిన మెహిదీ అలీ అలియాస్ సలీం సునాయసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో పిల్లలు లేని వారికి పిల్లలను అమ్మాలని పథకం వేశాడు.ఈ పథకంలో భాగంగానే షేక్ ఇస్మెయిల్,సుల్తానా బేగంలను మెహిది అలీ సంప్రదించాడు.మగ శిశువును అమ్ము కుంటే మీ ఆర్థిక ఇబ్బందులు తొలిగి పోతాయని వారిని నమ్మించాడు.అందుకు మెహిదీ అలీ శిశువు తల్లిదండ్రలకు రెండున్నర లక్షల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు.పాతబస్తీలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫాతిమా రెహ్మాన్,సయ్యద్ ఇంతియాజ్,నజ్మాబేగం,ఫిరోజ్ ఖాన్,సయిదా షేక్,నఫీజ్ బేగం,సయిదా బేగంలతో కలిసి మెహిదీ అలీ మగ శిశువును అమ్మటానికి ప్రయత్నించాడు.సమాచారం అందుకున్న సౌత్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు, చాంద్రాయణగుట్ట పోలీసులు కలిసి మగ శిశువును విక్రయించటానికి ప్రయత్నించిన పది మంది ముఠా సభ్యలను అదుపులోకి తీసుకున్నారు.ముఠా సభ్యుల నుంచి మగ శిశువును రక్షించి శిశు సంక్షేమ కేంద్రానికి తరలించారు.ఈ కేసును చాంద్రాయణ గుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొన్ని వ్యక్తి మృతి

**బేగంపేట సెప్టెంబరు 23,ప్రభాతవార్త**

కదులుతున్న ఆర్టీసీ బస్సును ఒక్కసారిగా వచ్చి ఢీ కొట్టిన యువకుడు తీవ్రంగా గాయపడి అనంతరం మృతి చెందిన సంఘటన మహంకాళీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది.ఈ సంఘటనపై ఆర్టీసీ కండక్టర్ రాముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జాన్ తెలియజేసారు.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.సోమవారం ఉదయం గం 10.40నిల సమయంలో జీడిమెట్ల డిపోకు చెందిన బస్సు సికింద్రాబాద్ నుంచి గండి మైసమ్మకు బయలు దేరింది. బస్సు మార్గ మధ్యంలోని కోరమాండల్ బిల్డింగ్ దాటుతుండగా ఆ బిల్డింగ్ ముందు ఫుట్‌ఫాత్ పై కూర్చుని ఉన్న సుమారు 35నుంచి 40సంవత్సరాలు వయస్సు ఉన్న ఒక వ్యక్తి అకస్మాత్తుగా నడుస్తున్న బస్సు వెనుక ఫుట్‌బోర్డు ను ఢీ కొట్టాడు.ఈ క్రమంలో అతని కుడి చెవి తెగిపోయి తీవ్ర రక్తస్రావం అయి అక్కడి కక్కడే మృతి చెందాడన్నారు.మృతి చెందిన వ్యక్తి కోరమాండల్ భవనంలోని ఓ కార్యాలయంలోకి వెళ్లేందుకు పలుమార్లు ప్రయత్నించాడన్నారు.ఈ సమయంలో అక్కడి విధులలో ఉన్న సెక్యూరిటీ గార్డులు దేవీదాస్ రాజు ఓం ప్రకాష్,అరుణ్ పాండాలు అతన్ని అడ్డుకుని నీరు తాగించి ఫుట్‌ఫాత్‌పై కూర్చోబెట్టారన్నారు.అతని మానసిక పరిస్థితి బాగోలేదని గుర్తించామన్నారు.తరచూ వంటిపై వున్న జాకెట్ ను తీసి వేసుకుంటూ ఏదో పిచ్చిగా మాట్లాడాడన్నారు.అతని కుడి చేతిపై మామ్ కుట్టి అని రాసి ఉందన్నారు.మృతుని ఆచూకి తెల్సిన వారు మహంకాళీ పోలీసులను సంప్రదించాలని,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జాన్ తెలియజేసారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై మరో దాడి

**తార్నాక, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** విధినిర్వాహణలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులపై ధాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని పదే పదే పోలీస్ అధికారులు హెచ్చరించినా దుండగుల్లో మార్పు రావడం లేదు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇఫ్లూ వైజెంక్షన్ వద్ద తమకు ధారి ఇవ్వలేదనే ఆగ్రహంతో ఆర్టీసీ డ్రైవర్‌ను విచక్షణారహితంగా ముగ్గురు దుండగులు ధాడికి చేసిన ఘటన మరువక ముందే ఇదే పోలీస్ స్టేషన్ పరిధిలో తాజాగా మరో ఘటన జరిగింది. ఇన్స్‌పెక్టర్ రాజేందర్ కథనం ప్రకారం. కుషాగూడ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఇ.యాదయ్యను వారాసిగూడకు చెందిన టెంట్‌హౌజ్‌లో పనిచేసే ఇద్దరు దుండగులు తమకు దారి ఇవ్వలేదని కోపంతో అతడిపై పిడిగుద్దులు గుద్దారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ పారిపోతున్న అతనిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ధాడికి పాల్పడిన టెంట్ హౌజ్‌లో పనిచేసే ఆటో ట్రాలీ డ్రైవర్ జాన్, అతనితో ఉన్న జగదీష్‌ను కూడా పోలీసులు అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అదేవిదంగా ఆర్టీసీ డ్రైవర్ దరావత్ గనేష్‌పై దాడి చేసిన ఘటనలో కూడా ఖైరతాభాద్‌కు చెందిన అర్వందర్ సింగ్(30), ఉజిత్ సింగ్(25), లక్ష్మణ్ సింగ్(50)లను కూడా రిమాండ్‌కు తరలించారు.

# నగరంలో హైలెవెల్ కమిటీ సమావేశం..

- -సమావేశంలో పాల్గొన్న అన్ని శాఖల ఉన్నతాధికారులు
- -అన్ని శాఖల సమన్వయానికి త్వరలో వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయం
- -సిఎం రేవంత్ ఆదేశాల మేరకే ఈ ప్రత్యేక సమావేశమన్న ఉన్నతాధికారులు



**పంజగుట్ట సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరంలో ఉన్నతస్థాయి అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం ఈ సమావేశం జరిగింది.నగర పోలీసు కమీషనర్ సీవీ ఆనంద్,ఎమ్ఎయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి, హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్,హెచ్ఎండీఎ కమీషనర్ సర్ఫ్రారాజ్ అహ్మద్,సైబరాబాద్ పోలీసు కమీషనర్ అవినాష్ మహంతి,రాచకొండ కమీషనర్ జి. సుధీర్ బాబులతో ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవడానికి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో సమస్యలకు పరిష్కారాలపై దీర్ఘ కాలిక ప్రణాళికలపై పూర్తి స్థాయిలో చర్చలు జరిపారు. ట్రై పోలీసు కమీషనరేట్‌లు,జీహెచ్ఎంసీ ఇతర విభాగాల ట్రాఫిక్ కమీషనర్‌తో కూడిన ఒక ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఐటీ కంపెనీలతో అనుసంధానం చేయడం, ప్రధాన నీటి వనరులలో నీటి మట్టాలను పర్యవేక్షించడం, నిర్వహించడం, సాంకేతికతను పెంచడం, ఉమ్మడి కమ్యూనికేషన్ ఫ్లాట్‌ఫారమ్‌పై సంయుక్త వర్క్‌షాప్‌ను నిర్వహించడంపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారుల నుండి ప్రత్యేక సూచనలు వచ్చాయి. ముఖ్యంగా కీలక జంక్షన్‌ల వద్ద అవసరమైన తక్షణ చర్యల విషయంలో ప్రత్యేకంగా చర్చించారు.నీటి ప్రవాహాన్ని మెరుగుపరచడానికి అవసరమైన ఇంజనీరింగ్ మార్పులు చేయూలాని సూచనలు వచ్చాయి. సమావేశంలో పిటీ అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్, ట్రాఫిక్ అడిషనల్ సిపి పి.విశ్వప్రసాద్, లతో పాటు జీహెచ్ఎంసీ, ట్రైకమీషనరేట్‌ల డీసీపీలు పాల్గొన్నారు.

# లక్నో స్మార్ట్ సిటీని సందర్శించిన హైదరాబాద్ మేయర్ బృందం

**హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** లక్నో స్మార్ట్‌సిటీ బెస్ట్ ప్రాక్టీసెస్ అధ్యయన పర్యటనలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 40మంది కార్పొరేటర్లతో కలిసి సోమవారం లాల్‌బాగ్‌లోని లక్నో స్మార్ట్‌సిటీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ మూడు కమాండ్‌సెంటర్లలో నిర్వహిస్తున్న కార్యకలాపాలను మేయర్ బృందం పరిశీలించారు. ఈసందర్భంగా సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ కమాండ్ సెంటర్, సేఫ్‌సిటీ కమాండ్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కమాండ్ సెంటర్లను సందర్శించారు. ఈసందర్భంగా బ్యాటరీతో నడిచే ఆటోల ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతన్నట్లు ,ప్రతికాలనీలో షెడ్యూల్ సమయం మేరకే నిర్దేశించిన రూట్‌లలో ఆటోలు వెళ్లేలా ఆటోల కదలికలను కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షిస్తున్నట్లు పరిశీలించారు. ఆటోలు ఆటోలు వెళ్లనట్లయితే వాటిని గుర్తించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సంబంధిత సూపర్‌వైసర్‌ను అక్కడకు పంపి వాకీటాకీద్వారా అప్రమత్తం చేయడం జరుగుతుంది. అలాగే మహిళలు, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈకమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈవ్‌టీజింగ్,చైన్ స్నాచింగ్, స్త్రీల వేదింపుల, అత్యాచారాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నట్లు గుర్తించారు. వివిధ నగర కేంద్రాలు, పాఠశలల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఏ1 ఆధారిత సాఫ్టవేర్ సిస్టం ద్వారా పర్యవేక్షిస్తూ ఏవేని అనుమానిత సంఘటనలు దృష్టిలోకి వస్తే వెంటనే పోలీసుకలు సమాచారం అందించి వాటిని నియంత్రిస్తున్నట్లు గుర్తించారు. ఈసందర్భంగా సిఎం యోగీ ఆదిత్యానాథ్‌తో మర్యాదపూర్వంగా భేటీ అయి పలుఅంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో మేయర్‌తోపాటు వివిధపార్టీల కార్పొరేటర్లు పాల్గొన్నారు.


యుపి సిఎం యోగిఆదిత్యానాథ్‌తో హైదరాబాద్ మేయర్,కార్పొరేటర్ల బృందం

## ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు



ప్రజావాణిలో భాగంగా గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్లలో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలు వెల్లువెత్తాయి. గాజులరామారం సర్కిల్ 26లో సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం ఎనమిది ఫిర్యాదులు నమోదుకాగా టౌన్‌ప్లానింగ్ విభాగానికి రెండు ఫిర్యాదులు, ఇంజనీరింగ్ విభాగానికి ఐదు ఫిర్యాదులు, ఎలక్ట్రికల్ విభాగం నుండి ఒక ఫిర్యాదులు వచ్చినట్లు ఉపకమిషనర్ మల్లారెడ్డి తెలిపారు.

**కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో...**

కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 పరిధిలో సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మా ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. సమావేశంలో సర్కిల్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందిపాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ రిధిలో మొత్తం తొమ్మిది సమస్యలపై ఫిర్యాదులు నమోదుకాగా టౌన్‌ప్లానింగ్ విభాగానికి చెందినవి ఆరు, టాక్స్ విభాగంనుండి ఒకటి, ఎంటమాలజీ విభాగానికి ఒకటి, హెల్త్, సానిటేషన్ విభాగాల నుండి ఒక్కఫిర్యాదు నమోదు అయినట్లు సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మా తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగుల ధర్నా



ధర్నా చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

**సైఫాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని కోరుతై అఖిల భారత బ్యాంక్ ఆఫ్ బరోడా విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం హిమాయత్‌నగర్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా హైదరాబాద్ జోనల్ కార్యాలయం ఎదుట విశ్రాంత ఉద్యోగుల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వవవై.జానికిరామ్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా విశ్రాంత ఉద్యోగులు చాలా కాలంగా ఆనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, బ్యాంక్ యాజమాన్యం ఉద్యోగుల సమస్యలు పరిష్కారించడంలో ఉదాసిన వైఖరి అవలంభిస్తున్నదని ఆరోపించారు. బ్యాంక్ పెన్షనర్ల సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదని, పెన్షన్ సవరణను వెంటనే జరపాలని, ఆరోగ్య బీమా ప్రీమియంను తగ్గించాలని, జిఎస్‌టిని ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వారు బ్యాంక్ జోనల్ మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని కలిగియుండాలి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవరుచుకోవాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్తాలు సూచించారు. ఈ మేరకు సోమవారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని కార్మిక శాఖ కార్యాలయం సమీపంలోని గుడిశెట్టి శంకరయ్య సతీమణి వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వివరించారు.కార్యక్రమంలో అన్నదాత పొద్దుటూరి నరసింహరావు, సంఘం నాయకులు పల్లెర్ల రమేశ్, కేవీపి ప్రసాద్, వెంకటసుబ్బయ్య, బాలచందర్, మామిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.


### కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి



మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన శివకుమార్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని టి-పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు. గాంధీనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టి-పిసిసి సభ్యుడు పాత శివకుమార్ (జగన్) సోమవారం పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మహేష్ కుమార్‌గౌడ్‌ను కలిసి ఘనంగా సత్కరించారు.

### భారతీయ సంస్కృతికి నెలవు సంగీత నృత్యకళలు




సంస్థ ప్రత్యేక వార్షిక సంచికను ఆవిష్కరిస్తున్న కళాకృష్ణ, వసుంధర, విజయకుమార్ సుధామాల, రజిత్‌కుమార్ తదితర అతిథులు

**నాంపల్లి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**

భారతీయ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా శాస్త్రీయ సంగీత నృత్యకళలని ప్రముఖ నాట్యగురువు డా. కళాకృష్ణ అన్నారు. నవ్యనాటకసమితి ఆరున్నర దశాబ్ధాలు ఈ సంగీత నృత్యకళలకు సేవలను కొనియాడుతూ గత 5దశాబ్ధాలుగా సంగీత నృత్యకళల్లో పోటీలు నిర్వహించి యువకళాకారులను ప్రోత్సహించడం శ్లాఘనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, నవ్యనాటకసమితి సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషానిలయంలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న 49వ అకిల భారత సంగీత నృత్యపోటీ ప్రదర్శనల 4వరోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. కళాకృష్ణ సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, జి.వసుంధర, సంగీత విద్వాంసుడు వాసాగోపీనాథరావు, డా. రాధాసారంగపాణి, కె.సాగరరావు, డా. నందూరి విద్యారణ్యస్వామి, నిష్టల సుధామాల, డా. ఇందిరాహేమ, రజిత్‌కుమార్ తదితరులతో కలిసి సంస్థ ప్రత్యేక వార్షిక సంచికను ఆవిష్కరించారు. ఈనాటి సంగీత నృత్యపోటీల్లో కళాకారుల అద్భుత ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించి రంజింపజేశాయి.

## రవాణారంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారించాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:**

రవాణరంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేటు మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ నూతన ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం మాట్లాడుతూ కొత్తగూడెంలో రెండు రోజుల పాటు జరిగిన యూనియన్ మహాసభల్లో ప్రతినిధులు పలు అంశాలపై చర్చించడం జరిగిందని చెప్పారు. రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటోలకు పర్మిట్‌లు జారీ చేయాలని, ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలను పెంచాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను అదుకోవాలని కోరుతూ మహాసభలలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బి.వెంకటేశంగౌడ్‌ను యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమతం యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొనా న్నరు.




బి.వెంకటేశంను సత్కరిస్తున్న యూనియన్ నాయకులు

**యూనియన్ సలహాదారుగా కూనంనేని ఎన్నిక**

కొత్తగూడెంలో రెండు రోజుల పాటు జరిగిన యూనియన్ మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ గౌరవ సలహాదారుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గౌరవ అధ్యక్షుడిగా ఎఐటియుసి జాతీయ నాయకుడు వి.ఎస్.బోస్, అధ్యక్షుడిగా కె.జమలయ్య, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.డి. ఇమ్రాన్, ఉపాధ్యక్షులుగా ఎండి. ఒమర్‌ఖాన్, ఎ.బిక్షపతి యాదవ్, ఉప ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్యనారాయణ, బి.తిరుమలేష్‌గౌడ్, జి.వెంకటేష్, సి.హెచ్.జంగయ్య, టి.రాములు, చందు యాదవ్, బి.రాజుగౌడ్, పి.నర్సి రెడ్డి, కోశాధికారిగా ఎస్.అశోక్ ఎన్నికైనారు.

### బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే తలసాని



పాటిగడ్డ, ఎన్.బి.టీ.నగర్ నూతన అధ్యక్షుడు శేఖర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

సనత్ నగర్ నియోజకవర్గంలోని వివిధ బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. పాటి గడ్డ, ఎన్.బి.టీ.నగర్ బస్తీకి చెందిన శేఖర్ ముదిరాజ్ బస్తీ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం మారేడ్‌పల్లి లోని తలసాని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.బి.టీ.నగర్ నూతన అధ్యక్షుడు శేఖర్‌కు ఎమ్మెల్యే తలసాని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, అఖీల్, రఫీక్, ఇలియాజ్, సిద్ధిక్, నసీమా, శారధ పాల్గొన్నారు.

### రైల్వే ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహించాలి : జిఎం అరుణ్ కుమార్ జైన్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వేలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న రైల్వే ఉద్యోగులు సమన్వయంతో ట్రాక్ మిషన్లను, పరికరాలను సద్వినియోగం చేసుకొని పక్కా ప్రణాళికతో విధులు నిర్వహించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో భద్రతా సమీక్ష సమావేశంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతా అంశాలను సమీక్షిస్తూ విధి నిర్వాహనలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ రైల్వే భద్రతా విధానాలను తప్పని సరిగా పాటించాలన్నారు. పుట్‌ఓవర్ బ్రిడ్జ్‌ల్, ప్లాట్‌ఫారమ్‌ల ఎత్తు,పెంపు,వేటింగ్ హాల్, తాగునీటి సౌకర్యాలు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా భద్రతా సమీక్ష సమావేశంలో 9 మంది రైల్వే ఉద్యోగులకు ఎంప్లాయి ఆఫ్‌ది మంత్ అవార్డులను జిఎం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

### సతీష్‌కు అమెరికా ప్రెసిడెంట్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:**

అమెరికా అధ్యక్ష కార్యాలయం నుంచి ప్రెసిడెంట్స్ లైఫ్‌టెమ్ అచీవ్‌మెంటన అవార్డును తొలిసారిగా ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సతీష్ కత్తుల అనే తెలుగు వ్యక్తికి దక్కింది. ఆదివారం రాత్రి వాషింగ్టన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అమెరికా అధ్యక్షులు ప్రెసిడెంట్ జో బైడెన్ జూనియర్ పేరుతో సర్టిఫికేట్‌ను, గోల్డ్‌మెడల్‌ను సెనెటర్ జోయ్ మంచిన్ డాక్టర్ సతీష్‌కు అందజేశారు. అమెరికాను ఆరోగ్యవంతమైన దేశంగా మలిచే బృహత్తర కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కత్తుల క్యాన్సర్ వైద్యనిపుణులుగా స్వచ్ఛందంగా సేవలందించినందుకు ఈఅవార్డుకు ఎంపిక చేసి బహుకరించారు. డాక్టర్ సతీష్ తెలంగాణకు చెందిన వారు. 29ఏళ్లుగా అమెరికాలో సేవలందిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు తాను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగువారు ప్రపంచంలో ఎవ్వరికీ తీసిపోరని ముఖ్యంగా వైద్యరంగంలో భారతదేశంలో ప్రపంచ స్థాయి వైద్యనిపుణులు ఉన్నారని ఈఅవార్డును తెలుగుజాతి వైద్యనైపుణ్యానికి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు.

### సాయిబాబా దేవాలయంలో హుండి లెక్కింపు



జిటియస్ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో హుండి లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జిటియస్ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప సాయిబాబా దేవాలయంలో సోమవారం హుండి లెక్కింపు చేశారు. దేవదాయ ధర్మధాయ శాఖ ఇన్స్‌పెక్టర్ డి.మధుబాబు, కార్యనిర్వాహన అధికారి గుమ్మడిగల సుధాకర్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. సుమారు రెండున్నర నెలలకు గాను రూ.1,79,339లు వచ్చిందని తెలియజేశారు.ఫోటోరైటప్:బోరబండ సైట్ 3లోని స్మశాన వాటికలో పలు అభివృద్ది కార్యక్రమాలపై జరిగిన సమావేశంలో పాల్గొన్న కమిటి అధ్యక్షులు వేముల యాదయ్య .తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్‌పిఆర్‌హిల్స్ చౌరస్తాలలో ఓ ప్రవేటు స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్‌పిఆర్‌హిల్స్ లోని ఓమ్‌నగర్‌కు చెందిన సాయిచరణ్(12) 9వ తరగతి చదువుతున్నాడు. సాయంత్రం సైకిల్‌పై ఆడుకుంటూ రోడ్డు పైకి రావడంతో ఓ ప్రవేటు స్కూల్ బస్సు టైర్లకింద పడి గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలిం చగా బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. బోరడండ పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

### వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం నూతన కార్యవర్గం



శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం నూతన కార్యవర్గం

**మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**

కాటేదన్ శివరాంపల్లి శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. సంఘం చైర్మన్‌గా సోమా శ్రీనివాస్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వైస్ చైర్మన్‌గా సరాబు ఆనంత గుప్తా,డైరెక్టర్లుగా ఒరగంటి మల్లేష్ గుప్తా,సేడం వెంకట రమణ గుప్తా,సేడం శ్రీనివాస్ గుప్తా,న్యాలాంటి నర్సింహా గుప్తా,గోంగూలి వెంకటేష్ గుప్తా,చవ్వ వెంకటేష్ గుప్తా,కొండా కృష్ణయ్య గుప్తాలు ఎన్నికోబడ్డారు.

## అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తాం

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

బోరబండలోని సైట్ 3 స్మశాన వాటికలో ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఇందులో క్రైస్తవ, హిందు మతాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ సైట్ 3లోని స్మశాన వాటికలను అన్ని వర్గాల వారు కలిసి మెలిసి అభివృద్ది పరుచుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే జిహెచ్‌ఎమ్‌సి తరపున స్మశాన వాటిక కమిటిని అధికారికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇందులో అన్ని వర్గాలకు అన్ని ప్రాంతాలకు చెందిన వారికి ప్రాధాన్యాత కల్పిస్తామని బోరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్ రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డిలతో చర్చించి ఒక ప్రణాళిక బద్దంగా నూతన కమిటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.గతంలో డిప్యూటి మేయర్‌గా బాబాఫసియుద్దీన్ ఉన్నపుడు కోటిన్నర రూపాలయలతో స్మశాన వాటిఇక అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీజెఆర్ కమిటి అధ్యక్షులు వేముల యాదయ్య, సీతారామ్ రెడ్డి, బాలయ్య, ఆర్.యాదయ్య, వేముల వెంకటేష్, మల్లేష్, చెన్నయ్య, సతీష్, యాదగిరి, పాస్టర్ కృపాసన్నిది, పాస్టర్ స్వామిదాసు, పాస్టర్ సత్యానందం, పాస్టర్ మోజస్ తదదితరులు పాల్గొన్నారు.

### పరిశుభ్రతను పాటిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం : రామకృష్ణారెడ్డి

**నార్సింగి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :**

పౌరులమంతా స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటిద్దాం... పర్యావరణంను కాపాడుకుందాం అని మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. 19.వ, వార్డులో ఉన్న రోడ్లపై చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ నీరు, చెత్త నిలువ ఉంటుందో అక్కడే దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. అంటు వ్యాధులకు దూరంగా ఉండాలన్నా, ఆరోగ్యానికి దగ్గరగా ఉండాలన్నా ప్రజలంతా స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు. ఇళ్లలోని చెత్తను ఎత్తి రోడ్ల పక్కల వేయవద్దని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే వేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్ధోలు శ్రీరాములు, బషీర్, ఏర్పుల కుమార్, శ్రవణ్, మహేందర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ అసిస్టెంట్ పోస్టులన్నీ బిఈడీ అభ్యర్థులకే కేటాయించాలి

**నిరుద్యోగ జేపీసీ చైర్మన్ నీల వెంకటేష్ డిమాండ్**



బిఈడీ అభ్యర్థులతో కలిసి అభివాదం చేస్తున్న నీల వెంకటేష్ , కుమార్, పాండు తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:**

స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వందశాతం బిఈడీ పూర్తిచేసిన వారికే కేటాయించాలని నిరుద్యోగ జేపీసీ చైర్మన్ నీల వెంకటేష్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో బిఈడీ అభ్యర్థులు ఎస్జీటీ రాసుకునే అవకాశాన్ని కోల్పోయారన్నారు. దీంతో డీఈడీ వారికే ఎస్జీటీ పోస్టులకు అవకాశం లభించిదని, అలాంటప్పుడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులన్నింటినీ బిఈడీ వారితోనే భర్తీ చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా విద్యాశాఖలోని 26వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. జాతీయ నూనతన విధానం ఆధారంగా విద్యావ్యవస్థలో మార్పులు చేయాలని ప్రైమరీ ,హైయర్ ఎడ్యూకేషన్ విభాగాలు వేర్వేరు చేయాలని ఆదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో బిఈడీ అభ్యర్థులు భూక్యాకుమార్, పాండు, అశోక్ చౌహాన్, కిరణ్‌కుమార్, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణలో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణలో ప్రతీ పౌరుడు స్వచ్ఛందంగా భాగస్వామి కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో రంగారెడ్డి జిల్లాలోనే తొలి ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా లక్ష్మీ స్వయం కృషి "పర్యావరణ సహిత-ప్లాస్టిక్ రహిత ఇస్తరాకుల" తయారీ కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా చిన్నతనంలో సహజసిద్ధంగా లభించే మొత్కు ఆకులతో తయారు చేసిన ఇస్తరాకులను పండగల సమయంలో, శుభ కార్యాల సమయంలో భోజనం చేసేందుకు ఉపయోగించే వారమన్నారు. గత మూడు దశాబ్దాలుగా ప్లాస్టిక్ భూతం అన్నింటిని కబళించివేసిందన్నారు. ఇప్పుడు ఏ శుభకార్యంకు వెళ్లినా ప్లాస్టిక్ ఇస్తరాకులు, గ్లాసులను విపరీతంగా వాడేస్తు, భూమి, నీరు, గాలి కాలుష్యం పెరుగడంలో అందరం భాగస్వాములం అవుతున్నామన్నారు. భావి తరాల బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలన్నా, గాలి, నీరు, మట్టి కాలుష్యం నుంచి కాపాడబడాలన్నా ప్రజలందరూ తిరిగి ప్రకృతి సిద్ధమైన జీవనంను గడుపాలన్నారు. ఖానాపూర్‌లోని మహిళలు ప్లాస్టిక్‌ను వాడకుండా కేవలం ఆకులతోనే ఇస్తరాకులను తయారు చేసేందుకు ముందుకు రావడం అభిందనీయమని, ఇలాంటి కేంద్రాలు మరిన్ని పెట్టేందుకు మహిళా సంఘాలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి నుంచి గండిపేట మండలంలోని



ఖానాపూర్‌లో ప్లాస్టిక్ రహిత ఇస్తరాకుల కేంద్రంను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

ప్రజలందరూ సహజసిద్ధమైన ఆకులతో తయారు చేసే ఈ ఇస్తరాకులనే మీ శుభకార్యాలలో వాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మార్పు మనతోనే ప్రారంభమవ్వాలన్న కసితో అందరూ ఈ ఆకులను వాడాలన్నారు. అలాగే ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పరిశుభ్రత-పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండయ్య ముదిరాజ్, క్యాతం అశోక్ యాదవ్, రామేశ్వరం నర్సిహ్మా, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కూల్చివేతల బాధితులను పరామర్శించిన ఎంపీ ఈటల

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి నల్లచెరువులో హైడ్రా కూల్చివేతలు సందర్భంగా సంఘటన స్థలానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్‌తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆరోపించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి ఇక్కడకు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలకు కనీస సమయం కూడా ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్య చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పొట్టకూటి కోసం పదిమందికి ఉపాధి కల్పిస్తూ ఆశ్రయమిస్తున్నటువంటి వారిపై ఇలాంటి అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖచ్చితంగా నీకు వారి గోస తగులుతుందని తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటామని



కూల్చివేతల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు

వారికి కంపెన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జీ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జునపల్లి సూర్యారావు, కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, స్థానిక నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్, శంకర్‌రెడ్డి, చంద్రప్రకాష్‌రెడ్డి, నల్లచెరువు పట్టాదారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగంలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు : ఆచార్య యాదగిరి



పర్యాటక వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర కళాశాల విద్యాశాఖ సంచాలకులు ఆచార్య యాదగిరి,అతిథులు

**చార్మినార్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** రాష్ట్ర పర్యాటక రంగంలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు పెరిగాయని రాష్ట్ర కళాశాల విద్యాశాఖ సంచాలకులుఆచార్య యాదగిరి అన్నారు.సెప్టెంబరు నెల 27వ తేదీన జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సిటీ కళాశాల కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాలను ఆయన సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతూ విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తున్నదని తెలిపారు. పర్యాటక రంగంలో ఉన్న అవకాశాలను గుర్తించి కళాశాల విద్యాశాఖ,ఉన్నత విద్యా మండలి రెండు కళాశాలలో బిబిఏ టూరిజం,హస్పిటాలిటి మేనేజ్‌మెంట్ కోర్సులను గత సంవత్సరం ప్రవేశ పెట్టిందని ఆయన తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ పర్యాటక రంగ శాఖ ఉత్తర్వుల మేరకు ఈ సంవత్సరం అన్ని డిగ్రీ కళాశాలల్లో టూరిజం క్లబ్బులు ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. విద్యాశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్.రాజేందర్ సింగ్ మాట్లాడుతూ డిగ్రీలో టూరిజం కోర్సులో చేరిన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్, ఐఆర్‌సిటిసి మేనేజర్ కిశోర్ సత్య,సిక్కిం గ్లోబల్ టెక్నికల్ యూనివర్శిటి ప్రొఫెసర్ పోటుకుచి త్రయంబకం,కామర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్.కె.మల్లిఖార్జునరావు,డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్.రవీంద్ర బాబు,ఇఫత్ ఉన్నీషా, డాక్టర్. కోటీశ్వర రావు,డాక్టర్.కె.భాస్కర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పబ్‌లో మహిళ పట్ల అసభ్య ప్రవర్తన

### - డాక్టర్‌పై కేసు నమోదు

**గచ్చిబౌలి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**

పబ్‌లో ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడంటూ ఓ డాక్టర్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో గల తబలా రస పబ్‌కు ఓ ఐపిఎస్ అధికారి తన భార్యతో కలిసి ఈనెల 20వ తేదీన వెళ్లాడు. ఇదే పబ్‌కు నగరానికి చెందిన నలుగురు డాక్టర్లు సైతం వెళ్లారు. కాగా ఐపిఎస్ అధికారి భార్య వాష్ రూమ్‌కు వెళ్లి వచ్చే సమయంలో డాక్టర్ల బృందంలోని ఓ డాక్టర్ అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై మహిళ తబలా రస నిర్వాహకులకు పిర్యాదు చేయగా, సిసి కెమెరాల ఆధారంగా డాక్టర్‌ను గుర్తించిన పోలీసులు డాక్టర్ మీద కేసు నమోదు చేశారు. కాగా ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. డాక్టర్ మీద కేసు నమోదు విషయమై స్పందించేందుకు గచ్చిబౌలి పోలీసులు నిరాకరించారు. మరోవైపు డాక్టర్ వాష్ రూమ్‌కు వెళ్తున్న క్రమంలో అనుకోకుండా చేయి తగిలిందని, దీనిపై డాక్టర్ అక్కడే మహిళకు క్షమాపణలు చెప్పినట్లు తెలుస్తుంది. కాగా ఐపిఎస్ ఇచ్చిన సమాచారంతో తబలా రసో పబ్‌కు వచ్చిన గచ్చిబౌలి పోలీసులు డాక్టర్‌కు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, ఎక్కువ మోతాదులో మద్యం సేవించినట్లు తేలకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారని, రాత్రంతా స్టేషన్‌లో ఉంచి, ఉదయం పబ్ నిర్వాహకుల పిర్యాదుతో కేసు నమోదు చేసి డాక్టర్‌కు నోటీసులు అందజేసినట్లు తెలుస్తుంది. చిన్న విషయమైనా ఐపిఎస్ అధికారి కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


### క్రికెట్ బెట్టింగ్ అడుతున్న వ్యక్తి అరెస్ట్..

**గోషామహల్,సెప్టెంబర్ 23ప్రభాతవార్త:**ఆన్‌లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ అడుతున్న బెట్టింగ్ రాయుడున్ని సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేసి సుమారు 8లక్షల రూపాయల నగదుతోపాటు సెల్‌ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి కథనం ప్రకా రం... ఎంజె మార్కెట్ సమీపంలోని వాల్‌స్ట్రీట్ అపార్ట్‌మెంట్‌లో వికాస్‌జైన్(41) హెచ్‌టిటిపి//లక్కిస్టార్ 123పేరిట గోవా,కలెక్షన్ ఏజెంటుగా వాట్సప్ గ్రూపు ద్వారా క్రికెట్ బెట్టింగ్ అడిపిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సుల్తాన్‌బజార్ పోలీసులు దాడులు నిర్వహించి వికాస్‌జైన్‌నుఅదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.గోవా స్థావరంగా క్రికెట్ ఆడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అతనివద్ద ఉన్న 8లక్షల రూపాయలు,మొబైల్‌ఫోన్,ఆన్‌లైన్ ఐడి, పాస్‌వర్డ్, పంటర్, ద్విచక్ర వాహనంతోపాటు రూపాయలను లెక్కించే మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు.పంటర్ నుంచి గూగుల్‌ప్లే,ఫోన్‌పే ద్వారా నగదును20 నుంచి 35 మందితో కలిసి క్రికెట్ బెట్టింగ్ అడు తున్నట్లు తేలింది.వికాస్‌జైన్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరించారు.ఈ కేసును సుల్తాన్‌బజార్ ఎసిపి కె.శంకర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ఎస్ఐ జి.మధుసూధన్ దర్యాప్తు చేస్తున్నారు.

### గురుకుల సమస్యల పరిష్కారానికై ఛలో హైదరాబాద్

**ముషీరాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** గురుకుల సమస్యల పరిష్కారానికై ఈనెల 28న ఛలో హైదరాబాద్ పేరుతో చేపడుతున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మరియు గురుకుల సంఘాల జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం దోమలగూడలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మహాధర్నా గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య మాట్లాడుతూ సిబ్బంది ఎదుర్కొంటున్న 25 సమస్యలతో చార్టర్ ఆఫ్ డిమాండ్స్ రూపొందించి పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా సమస్యలు పరిష్కారం కాలేదని, అందుకే టీఎస్‌యూటీఎఫ్ మరియు గురుకుల సంఘాల జేఏసీ ఉమ్మడిగా ఈ నెల 12న ప్రభు త్వానికి దశలవారీగా పోరాట కార్యక్రమానికి నోటీసు ఇచ్చి పోరాటాలు ప్రారంభించామని తెలిపారు. ఈనెల 28న ఇందిరాపార్కు వద్ద చేపట్టబోయే మహాధర్నా ద్వారా అయి నా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకులల సంఘం జేఏసీ నా యకులు మామిడి నారాయణ, డాక్టర్ ఏ.మధుసూదన్, టీఎస్‌యూటీఎఫ్ మైనారిటీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విభాగ ప్రధాన బాధ్యులు డాక్టర్ బి.సురేందర్, ఎం.మహే ష్, ఇతర నాయకులు గణేష్, స్పెషల్ టీచర్స్ అసోసియే షన్ అధ్యక్షులు వేదాంతచారి, బ.లింగస్వామి, ఎం. సుధాకర్ పాల్గొన్నారు.

### అన్ని వర్గాల ప్రజలకు వైద్య సహాయం అందించటానికే ఆయుష్మాన్‌భారత్ : డా.లక్ష్మణ్



పేదలకు ఔషధాలు అందిస్తున్న డాక్టర్ కే.లక్ష్మణ్

**ముషీరాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సహాయం అందించటమే ఆయుష్మాన్ భారత్ ప్రధాన ఉద్దేశ్యమని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నరు. సోమవారం కవాడిగూడలోని ముగ్గు బస్తీలో సీజన్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవ పక్వాడ కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ హరిచరణ్ నేతృత్వంలోని వైద్య బృందంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. పేదల శ్రేయస్సే బీజేపీ లక్ష్యమని, పేద ప్రజల ఆరోగ్యం కోసం కేంద్రం అమలుచేస్తున్న పథకాల ద్వారా పది కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పూసరాజు, రమేష్‌రాం, వెంకటేష్, సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, భరత్‌గౌడ్, కవాడిగూడ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్‌బాబు, ఏ.ప్రభాకర్, కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

